# కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**జనం వాయిస్,మందమర్రి, సెప్టెంబర్ 4:**




మందమర్రి పాత బస్టాండ్‌లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు, ప్రిన్సిపాల్ ఏ. గుణవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయమే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి పాఠశాలకు తీసుకువచ్చారు. చిన్నారులు జంటలుగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చేసిన ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఏ. గుణవతి మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి పండుగను విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగించే విధంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాల నిర్వహణకు సహకరిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా తమ సహకారం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ. గుణవతి, రాం తిరుమల, శ్రీజ, షరీనా, స్పందన, శివాని, కృష్ణమోహన్, శ్రీనివాస్, వెంకటస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలు అమలు చేయాలి

## అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై చర్చించాలి.
## మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఐటీయూ వినతి.

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 4:**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సెప్టెంబర్ 7 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై చర్చించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం లక్షెట్టిపేటకు వచ్చిన రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్యూరిటీ గార్డులు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు, బిల్డింగ్ వర్కర్లు, ఐకేపీ వీఓఏలు తదితర సంఘటిత, అసంఘటిత కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం చెల్లించాలని, వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లిస్తున్న ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్యూరిటీ గార్డుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యా పరిపాలనలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు విశిష్ట ప్రతిభా పురస్కారం

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 4:**



విద్యా పరిపాలనలో విశిష్ట ప్రతిభా పురస్కారం--2026కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 43,072 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45,626కు పెరిగింది. దీంతో అదనంగా 2,554 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలల్లో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాల్లో కూడా 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. ముఖ్యంగా 2026--27 విద్యా సంవత్సరంలో 4,346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఐఎస్, సీసీఓలు, సీఆర్పీల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడింది. సెప్టెంబర్ 5న కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ అవార్డు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సమష్టి కృషికి రాష్ట్రస్థాయిలో లభించిన విశిష్ట గుర్తింపుగా నిలిచింది.

# భాజపా నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**సెప్టెంబర్4 జనంవాయిస్ పాలకుర్తి:**




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా ఈరోజు పాలకుర్తి మండల భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమము జరగకుండా పోలీసులు భాజపా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి దిష్టిబొమ్మ కార్యక్రమాన్ని జరగనివ్వకుండా అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు అప్రాజస్వామికమని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కు భారత ప్రజలకు ఉంటుందని ఇది హేయమైన చర్య అని అన్నారు .ఈ కార్యక్రమంలో కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తదితరులున్నారు

# అక్రమంగా తరలిస్తున్న 57 పశువులు పట్టివేత

## 5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం -- 11 మంది అదుపులో

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 4:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమంగా పశువులను తరలిస్తున్న ముఠాలపై టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ టీమ్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రెండు వేర్వేరు ఘటనల్లో భారీగా పశువులను పట్టుకున్నారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహించారు.

**మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో**

కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో మందమర్రి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. మూడు మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా 13 ఆవులు, 17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు సహాయకులు కలిపి 7 మందిని అదుపులోకి తీసుకుని, మూడు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో**



బెజ్జూర్ నుంచి రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను తరలిస్తున్నారన్న సమాచారంతో తాళ్లగురిజాల గ్రామంలో టాస్క్‌ఫోర్స్ బృందం దాడి నిర్వహించింది. రెండు మహీంద్రా క్యాంపర్ వాహనాలను తనిఖీ చేయగా 20 ఆవులు, 7 దూడలు కలిపి మొత్తం 27 పశువులు పట్టుబడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు సహాయకులు కలిపి 4 మందిని అదుపులోకి తీసుకుని, రెండు వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.



**రెండు ఘటనల్లో కలిపి..**

రెండు వేర్వేరు ఘటనల్లో 57 పశువులు, 5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా, మొత్తం 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులు, వాహనాలు, మొబైల్ ఫోన్లు, పశువులను సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన అట్టర్ ఫ్లాప్.

**ఆరు గ్యారెంటీలు ఆరు మోసాలుగా మారాయి.**
**మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్.**
**మరిపెడలో వంటా వార్పుతో బీఆర్ఎస్ నిరసన.**

**మరిపెడ, సెప్టెంబర్ 04(జనం వాయిస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని,ఆరు గ్యారెంటీలు ఆరు మోసాలుగా మారాయని మాజీ మంత్రి,డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డీఎస్ రెడ్యా నాయక్ విమర్శించారు.ఎన్నికలకు ముందు అలవికాని హామీలిచ్చి,100 రోజుల్లోనే అమలు చేస్తామని మాయమాటలు చెప్పి,1000 రోజులైనా నెరవేర్చకుండా ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ బంగ్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఎస్ రెడ్యా నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డోర్నకల్ యువనేత డీఎస్ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రతి ఒక్కటీ మోసమేనని మండిపడ్డారు.మహాలక్ష్మి గ్యారెంటీ మోసం:మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు.ఏడాదికి తులం బంగారంతో కల్యాణ లక్ష్మి అన్నారు.1000 రోజులైనా ఒక్క మహిళకు



కూడా రూ.2500 రాలేదు.ఆర్టీసీ బస్సు ఫ్రీ అని చెప్పి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు.మహిళలను ప్రయాణికులను బస్సుల్లో ఇరికి ఇరికి పోయేలా చేసినారు.రూ.500కే గ్యాస్ సిలిండర్ అన్నారు,అది కూడా ఎవ్వరికి రావడం లేదు.రైతు భరోసా గ్యారెంటీ మోసం:రైతుకు ఏడాదికి రూ.15,000,కౌలు రైతుకు రూ.12,000,రూ.2 లక్షల రుణమాఫీ 100 రోజుల్లో చేస్తామన్నారు.ఇప్పటివరకు రుణమాఫీ సగం మందికి కూడా కాలేదు.రైతు భరోసా డబ్బులు ఎప్పుడు పడతాయో తెలియదు.రైతు బీమా ఎత్తేశారు.కేసీఆర్ ఇచ్చిన రైతుబంధును కూడా సరిగ్గా ఇవ్వడం లేదు.ఇందిరమ్మ ఇండ్ల మోసం:ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ఇప్పటివరకు డోర్నకల్ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేదు.యువ వికాసం గ్యారెంటీ మోసం:యువతకు ఉద్యోగాలు ఎక్కడ? మెగా డీ ఎస్ సి అని చెప్పి పాత నోటిఫికేషన్లనే మళ్లీ చూపిస్తున్నారు.యువతను పూర్తిగా మోసం చేశారు.చేయూత గ్యారెంటీ మోసం:వృద్ధులు, వితంతువులకు రూ.4000 పెన్షన్,వికలాంగులకు రూ.6000 పెన్షన్ అన్నారు.1000 రోజులైనా రూ.4000 ఇవ్వలేదు.కొత్త పెన్షన్లు



కూడా ఇవ్వడం లేదు.కేసీఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్ ఎత్తేసి గర్భిణీలను ఇబ్బంది పెడుతున్నారు.ఆరోగ్య గ్యారెంటీ మోసం:రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ అన్నారు.కానీ హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక ప్రైవేట్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీని ఆపేశాయి.పేదవాడు అనారోగ్యానికి గురైతే ఆరోగ్యశ్రీ ఉన్నదాని ధైర్యాన్ని కోల్పోయేలా చేశారు.ఆసుపత్రికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి తెచ్చారు.కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని,కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు,సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు గుగులోతు వెంకన్న,తేజావత్ రవీందర్,గిరిపురం శాస్త్రి,గంట్ల సుజాత,మహిపాల్ రెడ్డి,గంట్ల సుధాకర్ రెడ్డి,నారెడ్డి సుదర్శన్ రెడ్డి,ఉప్పల నాగేశ్వరరావు,హరి నాయక్,అజ్మీరా రెడ్డి,లూనావత్ వెంకన్న,బోడ భాస్కర్,జాటోత్ బాలాజీ,లాల్ సింగ్,కాళు నాయక్,బేబీ రవి,కళావతి,యుగేందర్ తదితర నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,మహిళలు,వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలి

## బిజెపి పార్టీ గిరిజన మోర్చా సునావత్ మోహన్ నాయక్ సిద్దిపేట అధ్యక్షులు డిమాండ్



**జనం వాయిస్.అక్కన్నపేట సెప్టెంబర్.04**

కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ: గత ప్రభుత్వం హుస్నాబాద్‌లో పాఠశాలను నిర్వహించగా, కొత్త ప్రభుత్వం వచ్చి 1000 రోజులు కావస్తున్నా ఇంకా హుస్నాబాద్‌లోనే కొనసాగించడం సరైంది కాదన్నారు. గతంలో 7.5 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, కబ్జాలకు గురికాకుండా పోరాడి దక్కించుకున్నామని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులు కేటాయించి, కనీస ప్రణాళికలు



రూపొందించడంల స్థానికేతరుడైన స్థానిక మంత్రి మరియు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అక్కన్నపేట మండలంలోనే గిరిజన బాలికల పాఠశాలకు సొంత, శాశ్వత భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. స్వంత భూమి ఉన్నప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం వల్ల గిరిజన విద్యార్థినులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు దీనికి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వెంటనే శాశ్వత భవన పనులు ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో ప్రతి తండాలో నిలదీసి, ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ ST మోర్చా జిల్లా ఇంచార్జ్ గుగులోత్ తిరుపతి నాయక్, సిద్దిపేట జిల్లా కో ఆపరేటివ్ కన్వీనర్ వేణుగోపాల్




రావు ,అక్కన్నపేట ప్రధాన కార్యదర్శి లు చెరుకు సంపత్, మడక రవికుమార్, సిద్దిపేట జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుగులోత్ లక్ పతి, సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ లు చొక్కా రెడ్డి, అర్జున్ నాయక్, మండల కార్యదర్శిలు పంగ శ్రీనివాస్ రెడ్డి,రైనా నాయక్, ప్రసాద్, ఉప అధ్యక్షులు సంక్రె సంతోష సమ్మిరెడ్డీ మోర్చా అధ్యక్షులు సాలెంద్ర తిరుపతి, గంగుల కుమార్, గిరిమల్ల రాజు,సాగర్, నగేష్,మాలోత్ రాజు, కుంట స్వప్న ,ధర్నా రాజు, సంజీవ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జంగపల్లి శ్రీనివాస్, రాజకుమార్, రమేష్, కుమార్, వేముగంటి తేజ , రవీందర్, గట్టయ్య కొలిపాక, లింగయ్య, శివరామ కృష్ణ, కనుకయ్య, గంట రాము, రాకేష్,యాదగిరి, రాజేష్, యటకార్ల శ్రీకాంత్, సతీష్,,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవ వేడుకలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**సెప్టెంబర్ 4 జనం వాయిస్ పాలకుర్తి:**

పీసీసీ ఆదేశానుసారం దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) పిలుపు మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జెండాలతో విజయోత్సాహాన్ని చాటిచెప్పారు. అనంతరం స్వీట్లు పంచుకుని ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయాలను ప్రజలతో కలిసి వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమే ఈ 1000 రోజుల పాలన అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పారదర్శకమైన, ప్రజా అనుకూలమైన పాలన అందిస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల



పథకం, రైతులకు రైతు భరోసా, పంట రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు మరియు యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని వివరించారు. ప్రజలపై ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అనేక రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందని, రైతాంగం, మహిళలు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, యువత అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరపుల మండల అధ్యక్షుడు దావరా అనిల్ కుమార్ దేవరపుల సర్పంచి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జిల్లా నాయకులు ధర్మారెడ్డి పాండు ఎస్టి సెల్ నాయకుడు సజ్జన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడేదెవరు..?

- కబ్జా కోరల్లో కురవి గ్రామ రెవిన్యూ ప్రభుత్వ భూములు.
- చేతులు మారుతున్న విలువైన ఆస్తులు!.
- రెవిన్యూ అధికారుల 'దాగుడు మూతలు'!.
- కురవిలో మొత్తం 275 ఎకరాల 22 గుంటల విలువైన ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు ఎందుకు దాస్తున్నారు?.
- ప్రభుత్వ భూములకు ప్రైవేట్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ల ఆరోపణలు.
- జిల్లా కలెక్టర్ లెక్క తేల్చాల్సిందే..! విచారణకు ప్రజల డిమాండ్.




**కురవి, సెప్టెంబర్ 4 (జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం, రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల పాలవుతున్నా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ భూములకు సైతం ప్రైవేట్ నెంబర్లతో యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు సాగిస్తున్నా, అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సర్వే నెం: 177 వివాదం.. దళిత నాయకుల ఆరోపణలు**
కురవి గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం : 177 తో పాటు దాని బై నెంబర్లపై పెద్ద ఎత్తున భూ అక్రమాలు జరిగినట్లు దళిత నాయకులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. విలువైన ఈ భూమిని ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా లబ్ధి పొందేలా రెవిన్యూ రికార్డులను తారుమారు చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులు, సామాజిక కార్యకర్తలు ఇప్పటికే జిల్లా స్థాయి 'ప్రజావాణి' వేదికగా ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, క్షేత్రస్థాయి రెవిన్యూ అధికారులు మాత్రం కనీసం పట్టించుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం.. సమగ్ర విచారణకు డిమాండ్**
ప్రభుత్వ భూముల కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి, వాటి చుట్టూ రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఇదువరికే రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అధికారుల వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, వారి నిర్లక్ష్యం కబ్జాదారులకు పరోక్షంగా వరంగా మారిందని సీపీఐ నాయకులు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాదారుల వెనుక ఉన్న ఆ అదృశ్య హస్తాలు ఎవరివి? వీరికి అండగా నిలుస్తున్న రాజకీయ శక్తులు ఎవరు? అనే కోణంలో విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ భవనాలకు స్థలం లేదు.. కానీ 275 ఎకరాల భూమి ఎటు పోయింది?**
కురవి గ్రామంలో ఏ ప్రభుత్వ కార్యాలయానికో లేదా ప్రభుత్వ భవన నిర్మాణానికో స్థలం కావాలంటే "స్థలం లేదు" అంటూ రెవిన్యూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. కానీ రికార్డుల ప్రకారం కురవి రెవిన్యూ పరిధిలో ఉన్న 275:22 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు ఎందుకు దాస్తున్నారు? ఎవరి ప్రయోజనాల కోసం ఈ వివరాలను గుప్తంగా ఉంచుతున్నారనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ఈ భూములపై క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరగాల్సిందేనని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**వివాదాస్పద అంశం.., విచారణకు డిమాండ్**
సర్వే నెం : 177 బై నెంబర్ల భూములపై దళిత నాయకుల తీవ్ర ఆరోపణలు, విచారణకు డిమాండ్. ప్రభుత్వ భూమి విస్తీర్ణం రికార్డుల్లో ఉన్న మొత్తం 275:22 ఎకరాల భూమిపై అధికారుల దాగుడు మూతలు. ప్రజావాణిలో పిర్యాదులు చేసినా స్పందించని రెవిన్యూ యంత్రాంగం.

**జిల్లా కలెక్టర్ లెక్క తేల్చాల్సిందే..!**
మండల కేంద్రమైన కురవిలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, ఇక జిల్లా వ్యాప్తంగా ఉన్న విలువైన ప్రభుత్వ భూములు ఎవరి కబ్జా కోరల్లో ఉన్నాయో ఊహించుకోవడానికే భయమేస్తోందని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ భూ దోపిడీని ఎండగడుతున్న నేపథ్యంలో, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములపై శ్వేతపత్రం విడుదల చేసి, కలెక్టర్ స్వయంగా లెక్క తేల్చాలని, బాధ్యులైన అధికారులపై, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 125 రకాల వంటకాలతో శ్రీకృష్ణుడికి ఛప్పన్ భోగ్ నైవేద్యం

- మాజీ కౌన్సిలర్ నాయిని రజిని సత్యనారాయణ.
- ఇబ్రహీంపట్నంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04,(జనం వాయిస్ ):**
ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ నివాసంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నాయిని రజిని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ నివాసంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పరిసర ప్రాంత ప్రజల సమక్షంలో వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకృష్ణుడికి అత్యంత ఇష్టమైన నైవేద్యంగా భావించే ఛప్పన్ భోగ్‌ను ప్రత్యేకంగా సమర్పించినట్లు తెలిపారు. పురాణ కథనాల ప్రకారం శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని తన చిటికెన వేలిపై ఎత్తిన సమయంలో ఏడు రోజుల పాటు ఆహారం తీసుకోలేదని, అనంతరం ఆయనకు 56 రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించారని, దీనినే ఛప్పన్ భోగ్ అని పిలుస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ నివాసంలో ఛప్పన్ భోగ్‌తో పాటు మొత్తం 125 రకాల వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించినట్లు నాయిని రజిని సత్యనారాయణ తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో కరువు పరిస్థితులు


- ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి..? మంచిరెడ్డి కిషన్ రెడ్డి.
- ఆరు గ్యారంటీ హామీలు ఎక్కడ..?.
- తులం బంగారం, మహిళలకు స్కూటీలు, రూ.2,500 హామీ ఏమైంది..?.
- రూ.500కే గ్యాస్ అన్నది ఏమైంది..? రూ.1,050కే సిలిండర్ ఇస్తున్నారు.
- పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్ బిసి బంధు, ఎస్సి బంధు వంటి పథకాలు ఏమయ్యాయి..?.
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పనులు ఎక్కడా కనిపించడం లేదు.
- ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు.
- ఆరుట్లలో బీఆర్ఎస్ నిరసన.





**ఇబ్రహీంపట్నం ప్రతినిధి,సెప్టెంబర్ 4(జనం వాయిస్ ):**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఆరు గ్యారంటీ కార్డులతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, మహిళలకు స్కూటీలు, పెన్షన్ల పెంపు, బిసి బంధు, ఎస్సి బంధు,కేసీఆర్ కిట్ వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం అధిక ధరకు సిలిండర్ కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల సర్పంచ్, మండల అధ్యక్షులు చీరాల రమేష్,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, చంద్రయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన యువ నాయకులు జెర్కొని రాజు,మహిళా కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేడులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4,(జనం వాయిస్) :**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించగా, ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. విద్యార్థులు ఉట్టి లాగుతూ, చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి సందడి చేశారు. వేద్నందన్, ఋగ్వేద నందన్, షైన ఆదిత్రి తదితర చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

# సాయి రిషి విద్యాలయ మాతృ మందిర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

- శ్రీ కృష్ణులు, గోపికల వేశాధారణలో అలరించిన చిన్నారులు.
- పిల్లల నృత్యాలు, వేషధారణలను చూసి మురిసిపోయిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు.
- ముఖ్య అతిధిగా హాజరైన రామగుండం ఏంఈఓ జింక మల్లేష్.

**జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 04:**
శుక్రవారం గోదావరిఖని లో శ్రీకృష్ణ జన్మాష్టమి శోభ సంతరించుకుంది. ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతుంటే, విద్యాసంస్థల్లో పాఠశాల పిల్లల అల్లరి, ముద్దు ముద్దు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలోని సాయి రిషి విద్యాలయ మాతృమందిర్ లో చిన్ని కృష్ణుల వేషధారణలో చిన్నారులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. పవర్ హౌస్ కాలనీలోని జిఎ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెల్లవారుజాము నుంచే గార్డెన్ ప్రాంగనం గోకులాలను తలపించింది. నెమలి పింఛం ధరించి, చేతిలో పిల్లనగ్రోవి పట్టుకుని చిన్ని కృష్ణులుగా... వర్ణరంజితమైన దుస్తుల్లో గోపికలుగా ముస్తాబైన చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, కృష్ణుని లీలలను కళ్లకు కట్టే నాటికలు అలరించాయి. వేడుకల్లో ప్రధాన ఘట్టమైన 'ఉట్టి ఉత్సవం' ఎంతో ఉత్సాహంగా సాగింది. గోవింద నామస్మరణలు, కేరింతల మధ్య చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు.







పిల్లల నృత్యాలు, వేషధారణలను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రామగుండం ఏంఈఓ జింక మల్లేష్ మాట్లాడుతూ మన సంప్రదాయాలని సాంస్కృతులను కాపాడుతున్న సాయి రిషి విద్యాలయ మాతృ మందిర్ యాజమాన్యాన్ని అభినందించారు. చిన్నారుల ప్రదర్శనలు చూసి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్.సంధ్యారాణి, హెడ్ మాస్టర్ ఎన్. లక్ష్మీ ప్రసన్న లతో పాటు టీచర్లు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# దేవరుప్పుల మండల కేంద్రం చౌరస్తాలో కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రభుత్వ పాలనపై మూడవ రోజు బిఆర్ఎస్ పార్టీ మహిళాలతో రోడ్డుపై వంట వార్పుతో నిరసన ధర్నా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

**సెప్టెంబర్ 4 జనం వాయిస్ పాలకుర్తి:**

**ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్:-**
రేవంత్ రెడ్డి చెప్పే మాటలు అన్నీ అబద్ధాలే
420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
మహిళలకు 2500 హామీతో ప్రతి ఒక్క మహిళకు లక్షరూపాయలు బాకి ఉన్నాడు
కళ్యాణాలక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తా అన్నాడు.? ఎంత మంది మహిళలకు తులం బంగారం ఇచ్చాడో చెప్పాలి
రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
రైతు బంధు మూడుసార్లు ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
రైతు బీమా పథకం ఉసే లేదు
పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో ఉంచిన గొప్ప వ్యక్తి కేసీఆర్.

